
# గీతాకారుడు శ్రీశ్రీ

ఆధునికాంధ్ర సాహితీ భారతంలో
శ్రీ కృష్ణుడు శ్రీశ్రీ
భావ కవితా భామల వస్త్రాపహరణం గావించి
బొమ్మలుగా చూపినవాడే కాదు —
తెలుగు సాహితీ ద్రౌపదికి
నవీన ఆలోచనా వస్త్రాన్ని ప్రసాదించిన విప్లవరేడు
బాధాసర్పదష్టులకై
కలాన్ని పట్టిన కాళీయమర్దనుడు
కలాన్ని కత్తిగా, చక్రంగా, విల్లుగా చేసుకుని
దుష్ట కంసాదులవంటి దోపిడీదారుల వ్యవస్థపై
విరుచుకుపడ్డవాడు
సాహితీ బృందావనిలో
కవితాభిమాన గోపికా మానస చోరుడు
ఆరాధ్యుడు, అనుసరణీయుడు
అనన్య సామాన్యమైన శబ్ద భావాల మేళవింపుతో
ఎందరినో సమ్మోహితులను చేసినవాడు
ప్రాసక్రీడలు అతని రాసక్రీడలు
సిగరెట్, ఆల్కాహాల్ ఆయన
ఎదిగేక గ్రోలిన పాలు పెరుగులు
SEX ను MIX చేసి వ్రాసే కలం
మరో చలాన్ని —
గిరజాల, లాల్చీల వేషం
ఇంకో కృష్ణశాస్త్రినీ
తీసుకురాలేనట్లే —
సిగరెట్, సీసాల వ్యసనం మాత్రం
మరో శ్రీశ్రీని ఎన్నటికీ సృష్టించలేవు
'సిరిసిరి మువ్వల' సవ్వడితో
లిమరిక్కుల ఛమక్కులతో
చిలిపి చురుక్ వ్రాతలతో
కవులను కవ్వించిన కవుల కవి
అస్తమయ మెరుగని సాహితీ రవి
విశ్వరూప దర్శనం
ఆయన కవితా స్వరూప సందర్శనం
'మహాప్రస్థానం'
ఆయన కావ్య జగత్తు కందించిన విప్లవ గీత
అభ్యుదయ కవితా రథసారథియై
విప్లవ శంఖాన్ని పూరించాడు
మరో ప్రపంచపు ఎర్రబావుటా ఎగరేసాడు
సంభవామి యుగేయుగే అన్నట్టుగా
ఈ శతాబ్దానికి శ్రీశ్రీగా.........
మరి మరో శతాబ్దానికి మరెవరిగావో.........?



జూన్ 15వ తేదీ
మహాకవి శ్రీశ్రీ
వర్ధంతి

—మేకా మన్మథరావు

ఆయ్. అల్లుడు గారొత్తన్నారండి. అల్లుడు గోరంటే నండి, అందరి అల్లుళ్ళ లాంటోరు కాదండి. మా పెద్ద రాజు గోరి అల్లుడు గోరండి. అంటే మామూలు విషయం అనుకున్నారేటండి. కాదండి మా రాజుగోరి కొక్కరే అల్లుడు గోరండి. మరారికి కూతురు గారొక్కరే కదండి. అందుకనండి అల్లుడు గోరు కూడా ఒక్కరేనండి సిత్తవండి.

''అరే యెంకన్నా, సంకురేత్రి పండక్కి అల్లుళ్ళు రావడం మామూలే కదంట్రా. మరి మీ రాజుగోరి కల్లుడొత్తే ఏంట్రా యిసేషం'' అంటారండి.
సిత్తం అలాగనికండి మరి. అడనే వుందండి తిరకాసు.

మా రాజుగోరంటే మీకు తెలుసుగదండి. మా వూరికే రాజు గోరండి. ఆరికున్న కమతం మరెవరికీ లేదు గదండీ. ఆరికున్న గాదులొక్కొక్క దాని సుట్టు కొలత వందేసి మడుసులు సేతులు బార్లా జాచి అందుకుంటే అందుతా యేమోనండి. అంతగొప్పోరండి. అదొకటే గాదండి. మారాజుగోరు మా పెద్ద గొప్ప మడిసండి. మా పెద్ద సత్తె కాలప్మనిషేనండి. ఆరు పుట్టాక రైలెక్కనేదండి. మనూరు దాటెల్లలేదండి. అసుమంటోరండి. అవు నాండి. అసుమంటి రాజుగోరింటికి కొత్త అల్లుడు గోరండి-

## అల్లుడు గారొచ్చేశారండి!

సత్తెప్రెమానకంగా కొత్తల్లుడు గోరండి- యిసాపట్నం ముంచొత్తన్నారండి. అందులోనూనండి మొదటిసారండి.
సె.సె.బయంగాదండి. గాబరా అండి.

యిసాపట్నం ముంచొత్తున్న అల్లుడి గోరికి మరేదలెట్టా సెయ్యాలో యేటో అని, సెప్పొద్దండీ, మాకే గాబరా గుందండి. మనూరికండి రైలుటేసన్ మూడుకోసులుం దండి. రైలు దిగాకండి నడిసో బండెక్కో రావాలండి. మనలాటోళ్ళవైతే నడిసేత్తామండి. మారాజుగోరికా అవ సరం లేదండి. ఆయన గోరెక్కడికీ యెల్లరు గదండే మరల్లుడు గోరికి సొగతం సెప్పాలిగదండి. అదెవరు సెప్పాలా అని గాబరా పడిపోతన్నవండి. ఆయ్. ఎంతైనా పెద్దరాజు గోరుకదండే. సాయంగా యెల్లాలా. నేకపోతే పెద్ద గుమాస్తాగోర్ని పంపించాలా అనే యిసయం ఇంకా తేల్లే దండి. మా రాజుగోరికి కొడుకుల్లేరు గదండే. ఆయ్. అందుకేనండి యీదరమ సందేహం. సాయంగా యెల్లి రైలు టేసన్ కాడే సొగతం సెబదారంటే- పెద్ద రాజుగోరు కదండే- తిరకాసయిపోద్దేమోనవి అనుమానవండి. మరలాగని యెల్లకపోతే- కొత్తల్లుడుగోరాయే- పట్నం ముంచొత్తున్నారాయే- మరేదగుందదేమో- ఆరేటన్నా అనేసుకుంటారేమో- అమ్మాయి గోరు దుఃకపడిపోతారేమో-అనండి. అదట్టా గుంవండి. ''అదేటి ఆరిక్కూడా మరేద తెలీదా'' అని సాటోళ్ళు అనేత్తారేమో, అప్పుడు మరీ తిరకాసయిపోద్దేమో నని- సెప్పొద్దండీ- కూపింత బెంగగానే వుందండి. ఏదన్నా సలహా సెబదారంటే, ఆరితోటెవరండే మాటాడేది.

బయంగాదండి. బక్తండి. అదొకటేగాదండి. అసలారు రోజు మొత్తం మీన అయిదారు మాటలు మాటాడితే గనవండి. అదైనా నండి, అమ్మాయి గోరితోటో, పెద్ద గుమాస్తాగారితోటో, కరణం గారితోటో మాటాడతా రండి. మరారితోమాటా డాలంటే కట్టవేనండి. ఆయ్. అలాగుందండి మరి యెవ్వారం. అందరం తిరకాసు పడిపో తన్నవండి. సిత్తవండి.

మరో తిరకాసేటంటేనండి. ఏసనికెలాగెల్లాలనండి. అల్లుడి గోర్న యెలా తీసుకురావాలా నండి. మనూర్లో యెడ్లబళ్ళు తప్ప మరేటుంటాయండి. అలాటప్పుడండి. యిసాపట్నం నుంచొత్తున్న అల్లుడు గోర్ని యెలా తీసుకు రావాలా అన్నది మా సెడ్డ తిరకాసెవ్వారంగుందండి. ఎందుకంటారేటండే. పట్నం అల్లుడు గోరు గదండే. మన నెక్కన మోటుగుండరుగదండే. ఎడ్ల బండైతే కుదుపులూ గట్రా గదండే. అదీగాకేనండి, రోడ్లు గట్రా బాగుండవు గదండే. ఎడ్లు తిరిగే రోడ్లు గదండే. కుదుపులయీ యెక్కువండి. అల్లుడిగోరికి ఒళ్ళు గట్రా నొప్పులయీ సేత్తే కట్టంగదండే. అయినా బయంనేదనుకోండి. మా అప్పన్న గోడి సెయ్యడితే ఎసుమంటి నొప్పులయినా సిటంలో మాయవయిపోతాయిండి. కానండి, ఈ లోపున అల్లుడు గోరు యేటనేసుకుంటారో అని సికాగ్గుందండి. నడిపి రమ్మనడం అసలు బాగోదుగదండే. ఆయిసం అలా గుందాండి అదట్టాగుంచండి.

అల్లుడుగోరుపట్నం నుంచొత్తున్నారు గదండి. అందు లోనూ యిసాపట్నంవండి. ఆడ సముద్రం గట్రా వుండాయంటండి. పెద్ద పెద్ద ఓడలయీ వుంటాయ టండి. అలాటి పట్నం నుంచొత్తున్న అల్లుడిగోరికి మరేద లెట్టా సెయ్యాలా అని మా సెడ్డ గాబరాగుందండి. ఆరు గాపీ గట్రా తాగుతారేమో. మరండి, మారాజు గోరింట్లో కాపీ యెవరూ తాగరండి. మాలాటోళ్ళం యెప్పుడైనా అత్తికెల్లినప్పుడు యెవరూ సూడకుండా గుబుక్కున తాగేత్తా వండి. ఆ కాపీ అనేదెలాగుంటుందో మా రాజుగోరికి తెల్వదండి. పెద్ద యెండి గిన్నెతో సీకట్నే సద్దెన్నవే తింటారండి మా రాజుగోరు. ఆరింట్లో గూడా అందరూ సద్దెన్నవే తింటారండి. మరలాటప్పుడు కాపీ గట్రా కాచ డం మాసెడ్డ కిక్కేనండి. అసలదేటో యెలాగ్గాచాలో తెలిత్తేగదండే. అదోటే గాదండి. వణ్ణంలో వారేటి తింటారో అనండి. పట్నం మదుసులు గదండే. ఆరి తిళ్ళయి నాజూగ్గుంటాయిగదండే. మననెక్కన తినమంటే కట్టవే నండి. అందుకోసరవనండి, ఏటి సెయ్యాలా గని తికమక పడిపోతన్నావండి.

మరో ఏటంటే నండి, పట్నం నుంచొత్తున్న అల్లుడు గోర్కి కాలచ్చేపం యేటా అనండి. మనూర్లో యేటుంటాయండి. వరి సేలండి. అయి గూడా కుప్ప లయి నూర్చేసినాం కదండి. బోడి గుంటాయండి. సీతాకాలం గనక రోడ్లయీ బురదగుంటవనుకోండి. మరి గంటే, పంట కాలవుందనుకోండి, అదేటి సూ త్తా రంటారు. ఇకపోతే సంకురేత్రికి తీర్త వెడతారండి పల్లాలమ్మ గుడికాడ. అదీ సూడొచ్చండి. రంగులరాట వెడతారండి. డప్పులూ గట్రా వోయిత్తారండి. అలాటి యారికి నచ్చుతయ్యో లేదో. సినేమాలు గట్రా లేవండి. సినేమాలు సూడాలంటే భీవారం యెల్లాలండి.

# గలగలా గోదారి

యిసాపట్టంలో యేసినట్టు తెల్లోడి సినేమా లెయ్యరండి. సెన్నా పట్టం సినేమా లాడతారండి. అల్లుడుగోరు అసుమంటి సినేమాలు సూత్తారా అని అనుమానంగుందండి.

ఆయ్. అలాగందరం మా సెడ్డ గాబరా పడిపోతన్నా వండి. అందరం బుర్రలొక కాడెట్టేసినా యిసయం తేలటం లేదండి. మా రాజు గోరయితే బెంగెట్టేసుకు నండి, సద్దెన్నం కూడా సరిగా తింటం లేదండి. అమ్మాయి గోరయితే సెప్పకండి. సిన్నోరు గదండి. మా సెడ్డ గాబరా పడి పోతన్నారండి.

ఆయ్. అలా గందరువూనండి. అన్ని యిసయాల గురించీ నండి. మా సెడ్డ సికాకు పడిపోతున్నావండి.

ఆయ్. అప్పుడండి కరణం గోరు కలగజేసుకున్నా



రండి. పెద్దరాజు గోరు, మనూరి మద్దెన సాయిదుంది గదండే, ఆరాదుండేట్టు- ఆరికి సాయంగా అవదాని గోరూ, సుబ్బరాజు గోరూ, రావన్న కాపు గోరు వుండేట్టు- కరణం గోరూ, పెద్ద గుమాస్తా గోరూ ఏసను కెల్లి అల్లుడి గోర్ని తీసుకొచ్చేటట్టు యేర్పాటు చేసారండి. అల్లుడిగోర్ని తీసుకురావడానికండే, మైసూ రెడ్లు కట్టిన బండి సిద్దం సేసావండి. ఆరికి కట్టం తెల్వ కూడదని బండిలో పరుపులూ గట్రా యేసావండి. ఆటి మీద తెల్లటి దుప్పట్లయీ పరిశావండి. ఆరికి బండెక్కడానిక్కట్టంగుంటదని సక్క బల్ల కూడా సిద్దం సేసావండి. అది యేరే బండిలో పెట్టావండి. అల్లుడి గోరి బండిలో, ఆరితో సమానంగా కరణం గోరూ, పెద్ద గుమాస్తా గోరూ కూసోడం బాగుండదు గదండే. అందుకనండి యేరే యేర్పాటు సేసానన్నమాట. అల్లుడి గోరికి- మరారితో పాటు యెవరొత్తారో తెలీదు గదండే- ఆరికి, తోవలో దాహం గట్రా యేత్తే తాగడానికనండి, తాబేటి కాయ నిండా మంచినీటి సెరువులో నీళ్ళు వొడగొట్టి పట్టండి, బండిలో యెట్టావండి, అంతే గాదండి, నేత కొబ్బరికాయలు- బొండాలండి - ఆయ్ అవి గూడా యెట్టావండి. అవి అందియ్యడానికి, బళ్ళెనక లగెత్తుకుని రావటానికేనండి- సన్నాసిగోణ్ణి, అబద్దం గోణ్ణి యేర్పాటు సేసావండి. మా శాకుల్లాంటి కుర్రోళ్ళండి. సిత్తవండి. అలాగనండి. మా గనంగా యేర్పాట్లు గట్రా సేసావండి. గాసులైట్లు గట్రా సిద్దం గున్నాయండి.

ఆయ్. అసలిసయవేటంటేనండి, రైలు బండెప్పు డొత్తుందో మా కెవరికీ తెల్దండి. సందాళ కొత్తదన్నా రండి. మద్దేనేలకే బయలెల్లి పోదారని అనుకున్నావండి.

ఆయ్. బళ్ళు సిద్దం సేసావండి. మైసూరెడ్ల బండి నండి నన్ను తోల మన్నారండి. అందరం బళ్ళలో కూసునున్నావండి. శకునం రావడానికి ఆడంగులు సిద్దం గున్నారండి. మాయెనకే సాయిడికాడి కెళ్ళడానికి మా రాజుగోరు, పెద్ద మదుసులు సిద్దంగున్నారండి. అమ్మాయి గోరు, అమ్మగోరు తలుపు లెనకాలున్నా రండి. ఆ పక్కన నోటికాడ సన్నాయెట్టుకుని, ఆడి మేళంతో నిలబడున్నాడండి అప్పన్న.

ఆయ్. యింతలోనండి, దూరంగా యెవరో ఆసామీ వత్తన్నారండి. పంచెకట్టుకున్నారండి. పైన లాల్చీ గామాల్చు యేసుకున్నట్టున్నారండి. శాలువాలాటిది కప్పుకున్నారండి. మీసాలు గట్రా వున్నాయండి. బుజాని కదేదో పెద్ద సంచీ లాగుందండి. కాళ్ళకి సెప్పులున్నా యండి. ఆకు సెప్పులండి. కుర్రమడి సేనండి. ఆయ్. మా రాజు గోరింటేపే వొత్తన్నారండి. అరుగోనండి. వొచ్చేసారండి. యెవరో యేటో అనుకున్నావండి. ఎవరో కొత్త మడిసి లాగున్నారండి.

ఆయ్ బాబోయ్. అల్లుడు గోరండే. మా రాజుగోరి అల్లుడు గోరండే. మా కరణంగోరు ఆనవాలట్టేసారండే. మూడు కోసల దూరం నడిసొచ్చేసారండే.

మా రాజుగోరి నోట్లో సుట్ట కింద పడి పోయిం దండి. మాటాడని మా రాజుగోరికే మాట తోస లేదండి. యేర్రి మొగవేసారండి. మే వందరమూ నండి, ఎలాగున్నోళ్ళం అలాగే బొమ్మల్లాగుండిపోయా వండి.

ఆయ్. అప్పుడండే, మా రాజుగోరి అల్లుడిగోరండే, గాందీ గోరి బక్తుడంటండి, కాంగిరేసంటండి, ఆయ్, మమ్మల్నందర్నీ సూసండి సిన్నగా నవ్వారండి. సిత్త వండి. మా సెడ్డ కమ్మగా నవ్వారండి.

ఆయ్. అల్లుడుగోరొచ్చేసారండి.